గోలకొండ పత్రిక

౧౦౩౫౫౮

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No. N. 45 — హైదరాబాదు—దక్కన్. — REGISTERED No. M. 2135

సంపుటము ౨ { ప్రభవ సంవత్సర మాఘ బ॥ ౧౨ శనివారము (౧౮ ఫిబ్రవరి ౧౯౨౮) } సంచిక ౭౫

యుద్ధములు—పరికరములు

(యాత్రికుడు)

దేవదానవుల సమరము

భూలోకము పుట్టిననాటి నుండి యుద్ధములు జరుగుచునే యున్నవి. హిందూ పురాణములను విశ్వసించినచో, సృష్టి ఆది నుండియు యుద్ధములు జరుగుచున్నవి. దేవాసురుల యుద్ధము లిన్ని యన్ని యని కావు. బ్రిటిషువారు భారతదేశమున సంపూర్ణ స్వాతంత్ర్య [illegible] బడయుటకు సలిపిన యుద్ధముల సంఖ్యను మించియున్న వీ దేవదానవుల యుద్ధముల సంఖ్య. సమరతంత్రములు, విశేషములలో కూడ పోలిక గలదు. దేవతల పద్ధతి బ్రిటిషువారి పద్ధతి. రాక్షసుల పద్ధతి [illegible] శతాబ్దపు దేశీయ ప్రభువుల పద్ధతి. [illegible] దానవులు బలవంతులును, విషయలంపటులును యుండిరి. వారి పలుకులు, చేతలు, నడతలు, అన్ని [illegible] మోటుతనమై యుండెను. వారి నాయకులు [illegible], అత్యంత మేధావులయ్యు సుసంస్కారములు లేకయుండిరి, కాని వారందరును [illegible] (Honest) యుండిరి. దేవతల వేషభాషలు నిటుగను, నవ నాగరికముగను, విజ్ఞానము సుశోభితముగను నుండెను. కాని వారిలో బ్రిటిషువారి కొంటెతనము, నాటకము ప్రబలముగ నుండెను. ఎల్లప్పుడును [illegible] స్వయంకృషి వలననే సర్వలోక సామ్రాజ్యమును బడయ యత్నించుచుండిరి. వారిపద్ధతి బహిరంగ యుద్ధపద్ధతి. కాని దేవతలు రణరంగమున [illegible] మాటిక నక్కజిత్తుల మారి [illegible] పద్ధతుల ననుసరించుచుండిరి. అంత అసురులు [illegible] దానవుల పెంపు అణచుచుండెను. అమృతపాన [illegible] మధుకైటభుల మరణ రహస్యమును వారినే తెలిసికొని చంపెను. ధర్మనిరతుడగు శిబిచక్రవర్తి దానమిచ్చి కనిపెట్టి, దానము వేడి, యాతని పాతాళమున కంపెను. వర్తక వ్యాపారమునకు అనుజ్ఞను, వాణిజ్యాలయముల నిర్మాణమునకు హక్కును [illegible] సంపాదించి, దేశీయ నవాబుల నణగద్రొక్కిన బ్రిటిషువారి పద్ధతి కూడ నిదియే. [illegible] విష్ణ్వంశసంభూతుడు కాడుగదా!

గ్రహముల ద్వంద్వ యుద్ధము

విజ్ఞానికులు కూడ ఈ విశ్వములో మొదటి నుండియు నొక విధమగు సమరము జరుగుచున్నదనియే చెప్పుచున్నారు. సూర్యుడొక గొప్ప అగ్నిగోళము. ఇట్టి స్థితియందింకను నెన్నియో నక్షత్రములు గలవు. ఇట్టి స్థితియందే మన భూలోకము గూడ నొకప్పుడుండెను. బ్రహ్మాండమున విశ్వమిట్టి లెక్కకు మిక్కుటమైన జ్యోతిర్మయ గ్రహములచే నిండి యుండెను. ఇవి దుర్వార్యమగు వేగముతో గిరగిర దిరుగుచు, ఒండొంటికి ప్రదక్షిణము చేయుచుండెను. ఒండొంటి ఆకర్షణ శక్తిచే నివి ఆకాశమున నిలుచుచుండెను. ఈ గ్రహములలో ఒక విధమగు సమరము జరుగుచుండెను. అధిక శక్తిగల గ్రహము, హీన శక్తిగల గ్రహమును, తన ఆకర్షణ శక్తి విజృంభణముచే లాగికొని, కాల్చివైచి, భస్మము చేసి, నాశనము గావించుచుండెను. ఇట్లెన్నియో లక్షల గ్రహములు నాశనమయి యున్నవి. నేటికిని ఈ యపూర్వ సమరము జరుగుచునే యున్నది. అందుచేతనే మన మెన్నియో నక్షత్రములు తెగి రాలి పోవుట చూచుచున్నాము. అది ఈ అనంత సమరఫలితమే! అందుకొన్ని మన భూలోకమునకు శతయోజనముల పైగా [illegible] గలవై యుండవచ్చును. అయినను అవి అనంతాకాశమున భస్మపటలమై మాయమగుచున్నవి.

ఇంతేకాదు. ప్రతి గ్రహములోను, నిరంతరాక సమరము జరుగుచుండును. ప్రతి గ్రహము ఒక ద్రావకాగ్నిజ్వాల గుండము. గ్రహగర్భాంతరములోని దుర్వార్యమగు వస్తువును, పరివేష్టిత వాతావరణశక్తి [illegible], భిన్నమగు కొలది, తోడి గ్రహముల శత్రువులైన కొలది, [illegible], అగ్నిజ్వాలలు నడుమ, భూమియందో, సముద్రములో లేక ఏ మూలగాని, ద్రావకమో, వస్తువో ఉత్పత్తిగాని సిద్ధమగుచున్నవి. అగ్ని, వాయువు, శీతలము, ఆకర్షణశక్తి మున్నగు అగమ్యమగు శక్తులెన్నియో అనంతకాలము సమరము సలిపి, ఒక మాదిరి గ్రహమును నిర్మించుచున్నవి. ఈ నిర్మాణములలో భూలోకమొకటి, చంద్రమండలమొకటి. అంగారకగ్రహమొకటి.

మంచి చెడ్డల పోరు

[illegible] తత్త్వజ్ఞానము నీతి గాథలు [illegible] సృష్టి మొదటినుండియు పాపము, పుణ్యము (Virtue) గలవట! వీటి మధ్యను [illegible] జరుగుచునే యుండునట! ఈ [illegible] సమరములో, పాపము, మానవులు, [illegible] పైగా ఒక విధముగ ప్రోత్సాహము నొసగుచుండునట! భగవంతు డొకడు మాత్రమే [illegible] ఈ ధాటిలో [illegible] బాధింపబడెనో, [illegible] సమకూర్చుచుండును. ఇది [illegible] గాథ.

ఇక హిందువుల కథలింతకు తీసిపోవు. కాని ఒక [illegible], ఒక్కొక కథలో [illegible] పోలేదు. [illegible] పురాణాలు [illegible] తెలుసు. కాని మొత్తము మీద మంచి చెడ్డల యుద్ధము కల్పముల [illegible] నని హిందువులందరు నమ్ముదురు.

ప్రకృతిలో పోట్లాట

ఇక భువర్లోక సువర్లోక [illegible] వదలి మన భూలోకమును గమనించుము.

[illegible]

రంజాను నెలలో
ఆంధ్రోద్యమ ప్రచారము
(౨)

గత సంచికయందు మేము చేసికొనిన విజ్ఞప్తి యాంధ్ర సోదరులలో కొందరి శ్రద్ధ నాకర్షించినట్లు కానవచ్చుచున్నది. గోలకొండ పత్రికా స్థాపకులును యిప్పుడున్న దీనికి దాని సంపాదకులుగను నుండి శ్రీయుత సురవరము ప్రతాపరెడ్డి గారు బి. ఏ., బి. ఎల్. గారు మన రాష్ట్రములోని కొన్ని జిల్లాల యందలి గ్రంథాలయముల దర్శించుటకును, మన యుద్యమ ప్రచారమునందుఁ తోడ్పడుటకును అంగీకరించి యున్నారు. వారు కాక మరియొక ఆంధ్ర పట్టభద్రుడును ఈ విషయమున నుత్సాహము కలిగియున్నారు. కేంద్ర సంఘ కార్యవర్గము శక్తి కొలది ప్రచార కార్యమును ఈ సెలవులలో జేయ సంకల్పించి యున్నారు.

గడచిన ౩—౪ సంవత్సరములలో కొందరు ఆంధ్ర యువకులు ఉస్మానియా విశ్వ విద్యాలయమున పట్టముల బొందినారు. వారిలో కొందరు దేశ కార్యములందు తమ యభిరుచిని ప్రకటించి యున్నారు. ఇట్టివారిలో శ్రీయుత పసుమాముల నృసింహ శర్మ బి. ఏ., ఎల్. ఎల్. బి. గారును, శ్రీయుత బి. యన్. శర్మగారును గత వత్సరమున సుజాత పత్రికను స్థాపించి, సంపాదించి, దానికి దేశమునందును గొప్ప కీర్తి కలిగించినవారై యున్నారు. శ్రీయుత నృసింహ శర్మగారిప్పుడు సంగారెడ్డియందు న్యాయవాద వృత్తి నవలంబించి పని చేయుచున్నారు. శ్రీయుత దత్తాత్రేయరావు బి. ఏ., ఎల్. ఎల్. బి. గారు మరియొక ఉత్సాహపూరితులగు యువకులు. శ్రీయుత మృత్యుంజయరావు బి. ఏ., ఎల్. ఎల్. బి. గారు నగరమునందే న్యాయవాదులుగా పని చేయుచున్నారు. జిల్లాలలో పని చేయుచున్న మన పట్టభద్రులలో పేర్కొనదగినవారు శ్రీయుతుల ఒద్దిరాజు రాజేశ్వరరావు బి. ఏ. ఎల్. ఎల్. బి. కోదాటి రామకృష్ణారావు వెంకటేశ్వర రావుగార్లు, వీరు గొప్ప కుటుంబములవారును ఉత్తమ స్వభావము గలవారునునగు విద్యాధికులు. ఖమ్మము వాస్తవ్యులగు శ్రీయుత అనంతరామయ్య బి. ఏ., గారు దేశ సేవాతత్పరుల ఇట్టివారింకను ఎందరో కలరు. మన ఉస్మానియా విశ్వ విద్యాలయమునుండి వెడలిన ఇట్టి ఆంధ్ర విద్యాధికులీ రంజాను సెలవులందు జిల్లాలలోనికి తాలూకా స్థలములకు వెళ్లి అచ్చటి గ్రంథాలయములను, విద్యా సంస్థలను చూచియు, జన సామాన్యమునకు విద్యా వైజ్ఞానికాది విషయములను బోధించియు దేశమును మేల్కొల్పుటవలసి యున్నది.

నిజముగా దేశము మేల్కొల్పవలసిన భారము పట్టభద్రులయందే కలదు. నూటికి ముగ్గురికంటె దిగువ నున్నవారు చదువును, మూఢ విశ్వాసములకు నిలయమైనట్టియు, పిరికి దనమునకును, నిస్సారతకును స్థానమైనట్టియు నిజాం రాష్ట్రములోని ఆంధ్ర దేశము [illegible] ప్రజలయొక్క సత్సేవను ఎంతయో కోరుచున్నది. రాజ్యాంగ విషయములను మన మింకను నిద్ర [illegible] మూ కొనపోవచ్చును. గొప్ప సంఘ సంస్కార విషయములను మన దేశీయు లింకను సందిగ్ధులు కాకపోవచ్చును. విద్యా విజ్ఞానాది విషయములందైనను మన [illegible] మేల్కొలుప నయోజితోడిదేశముల ప్రజలనియుండఁ [illegible] శీఘ్రముగ వలసిన వారము [illegible].

మానవుని శక్తి సామర్థ్యములు మహాద్భుతము [illegible] విజ్ఞానమును మానవుడు ఎంతి గొప్ప కార్యములైన చేయగలుగును. మన చుట్టుప్రక్కలనున్న దేశములందు ఎంతగా విజ్ఞానము [illegible] మన కన్నుల యెదుటనే [illegible] చుచున్నది. మనమి ఇతర దేశములవారి వెనుకబడి యున్నవారిగా భావించుచున్నాము. మన దేశమున [illegible] ప్రభుత్వమువారు వివిధశాఖల ద్వారా చేయుచున్న మేళ్లను గ్రహించుటకొని తమకుగల కష్టనిష్ఠురములను [illegible] తొలగించుకొనుటకు [illegible] ప్రచార సంబంధమగు పనులందు జోక్యము కలిగించుకొనుట మన విధియను భావము దగుచున్నవారి యుత్సాహము కలుగుటలేదు. ఇట్టిగాఢ నిద్రావస్థ యందున్న మన సోదరుల కన్నుల దెరచి వారిని ఇతర దేశములతో సమానముగ మనుష్యులనిపించునట్లు చేయవలసిన మహాభాగ్యమున ముందు అడుగు పెట్టవలసినవారు మన విద్యాధికులగు యువకులే యందురు, ముఖ్యముగా ఉస్మానియా విశ్వ విద్యాలయమునందు పట్టముల నందిన ఆంధ్ర యువకులే యని మా దృఢ విశ్వాసము, వీరు ఇతరులకు కొంత దారి జూపినచో, లక్షలకొలది మూగనలు రాగలరు. దేశమునందు నూతనోత్సాహము కలుగగలదు! అది లేనిచో, మన దేశీయుల జీవచ్ఛవముల వలె నుండినచో, మనకు తరణోపాయ మెయ్యది?

మన ప్రభుత్వమువారు మన విద్యాభివృద్ధికై లక్షలకొలది ద్రవ్యమును వ్యయము చేయుచున్నారు. కాని జనులు శ్రద్ధ గైకొననిచో, వారేమి చేయగలరు ప్రభుత్వము వారొసగు ప్రసారములను గ్రహించక పోయినచో లాభమేమి? ఉదాహరణముకొరకు జూడుడు. లోకల్ఫండు సంఘములలో ఎన్నిక పద్ధతి ప్రవేశ పెట్టెదమని మన ప్రభుత్వమువారు (౮౦) సంవత్సరములకు ముందే వాగ్దాన మొనర్చిరి. పరంగల్లు జిల్లాలోని సోదరులు దరఖాస్తుల పంపగానే ఉస్మానాబాదు గుల్బర్గా జిల్లాలవారు ఈ సంస్కారమవసరమని ప్రభుత్వమువారిని కోరిరి. దయామయులగు మన ప్రధాన మంత్రిగారు ఈ సంస్కారము ఇయ్యదగినదే యని యంగీకరించిరి. నలుగురును ఏకీభవించి కావలె నన్నచో ఇచ్చి తీరెదరు! వారికి ప్రజలపై ప్రేమ మెండుకదా, అయినను, గ్రామములందును, తాలూకాలందును, జిల్లాలందును ప్రజలు, నికరులను తెలిసికొనని పక్షమున, ఎన్నికల వలన కలుగు లాభములను, ఇప్పుడు వాడుక యందున్న పద్ధతిలో గల లోపములను తెలిసికొనని పక్షమున, ఉపయోగ మేమికలదు? ఇట్టి విషయములను, ఉపయోగకరములగు నితర విషయములను ప్రజా సముదాయమునకు తెలుపవలసిన వారము విద్యాధికులగు న్యాయవాదులైనను, పట్టభద్రులైనను కాకపోయిన, ఎవరైనను [illegible] గలరో యూహింపుడు.

మా యీ విజ్ఞప్తి సోదరుల హృదయముల నాకర్షించుచున్నదని నమ్ముచున్నాము. ఏ ప్రాంతము లోని విద్యాధికులు ప్రాంతములందు జరిగి కొంత పని చేసిన [illegible] దేశ కల్యాణము [illegible] సోదరులేమి చేయుచున్నారో యాలోచించవలసి యున్నది.

ఆంధ్ర కేంద్రసంఘ } మాడపాటి హనుమంతరావు,
హైదరాబాదు } కార్యదర్శి

సారస్వత మందిరము

శ్రీకృష్ణ దేవరాయలు

శ్రీదేశోద్ధారకాంధ్రభాషానిలయమున శ్రీకృష్ణదేవరాయల జన్మదినోత్సవ సభా సంబంధమున సన్నిధానం సూర్యనారాయణశాస్త్రి గారిచే రచింపబడినవి.

శా॥ శ్రీవాణీసతి నొక్కచో నందిటను వాసిన్ శౌర్యలక్ష్మీసతిన్
నా వేఱొక్కెడ నందిటంచి గిరిరాజాంధ్రభాషామహోద్యానవ
ల్లీ వేశ్మంబుల నుమ్మతయ్యలను గేళింగూడి నా పట్టినిన్
భావింతుండగ కృష్ణరాయ! ధరణీపాలావతంసా! కవీ!

సీ. కట్టించినావు దిక్తటికుడ్యములనాంధ్ర
భాషాంగనకు దివ్యభవన మొండు
ఉయ్యాల లూగించి తుత్సాహమున రత్న
కీలితసౌవర్ణడోలలందు
విద్యామండించితివి బుధవాగ్జివితో
విహరింపగా గంధ చెనచి శోభనము
జరియింపజేసితి సకల భాషానవహా
తతికిగన్నాకు గా ఘనత నొసంగి

గీ. కానియాయుచ్చదశనుండి కాలువిఱుగ
నేడుబడి తేవదీని వసించు దైన్య
ముపచరించుచున్నారు; పూర్వోన్నతిని వ
హింపజేతురో నియట్లు కృష్ణరాయ!

గీ. ఆంధ్రభాషాకదమ్మ వలచి యమృతరుచి
గలుగురత్నంబు దీసినీ నాబుధాని
విలువ గట్టి బరీక్షకుల్ వేనవేలు
ప్రమతపడుచున్నదీ కాని వ్యర్థంబచుయ్యె.

కం. అవనీరాజ్యంబునకం
కవితారాజ్యంబునకును గిను దూరం బౌ
ధ్రువమండలంబులకు వలె
బ్రవిణా! పాలించి తెటులు పరమానందంబు.

కం. ఒక చేతగత్తిం దాల్చియు, నొక చేతంగలము బూని యుర్వీనాథ
ప్రకరమున కొక్కరొక్కరె కవులకు గురుడైతి వీవు కృష్ణనృపా!

శ్రీయుత ముడుంబ నరసింహాచార్యులు గారిచే రచింపబడినవి.

సీ॥ తనపాండితీసమ్మోహనసమాంధ్రకవ భూతి
కవుల సౌభాగ్యంబు లందియామ
తన దేశభక్తి తద్దయు భారతాంబకు
సంచితాహ్లాదమొసంగుచుండ
తన దానధారాప్రస్యందితాఖిల కేదార
ములమువర్షింపు ప్రస్ఫుటిచేయు
తన దయానందవృత్తి తపోనానావిధ
జనపాళికానందము ఘటింప

గీ॥ గరమునిమ్మంటకమునిరా ఘూటధాటి
నవని బాలించిదివికేగి నట్టిధీరు
శూరవరుకృష్ణరాయున స్తోకగరిమ
మదినిస్మరియింతు నెంతునమస్కరింతు.

సీ॥ తనప్రతాపాగ్నికెంతయు వైరినికరమ్ము
లొకవిచాలినయింధనాళిగాగ
తనఖడ్గకేళికా తతగర్వభూర్వహా
ధాటులెన్నగ నర్వ కోటిగాగ
తనభవ్యకీర్తిచంద్రముగాకునక్కవి
శ్రేణి చకోరము స్థితులుగాగ
తన సూనమేరకూ దతరాజలోకమ్ము
పరగనీరాకర నరణిగాగ

గీ. గరమునిమ్మంటకమునిరా ఘూటధాటి
నవని బాలించిదివికేగి నట్టిధీరు
శూరవరుకృష్ణరాయున స్తోకగరిమ
మదినిస్మరియింతు నెంతు నమస్కరింతు.

సీ. పాలయించినావు; దిగ్విజయంబు చేసి మా
రాంగనామ్ముల జయస్తంభములను
భరియించినావు; దుర్భరముమ్మహినోడించి
యఖిలాంధ్రభూభార మక్కజముగ
విలిఖించినావు, సద్విమలశయ్యాకళల్
దేరలగవిష్ణు చిత్తీయకావ్య
మలరించినావు; విద్యాభినవనద్యుధ
ప్రకరంబునకు నాలు వసతులిచ్చి

గీ॥ గరమునిమ్మంటకముని ఘూటధాటి
నవని బాలించి దివికేగినట్టిధీరు
శూరవరు కృష్ణరాయునస్తోకగరిమ
మదినిస్మరియింతు నెంతునమస్కరింతు.

మ॥ అకటా! సాధుహితమ్ము సత్యము వదాన్యత్వంబు, భా
సురవిద్వత్తయు, దేశభక్తియు, కృపాసౌభాగ్యము న్సాంతమున్
బరకాంతార్థ విరక్తియు, న్వినుత విశ్వశ్రీకరంబై నధ
న్మరణిన్, వెంటనె గొంపుబోయితివి స్వర్గం; బెంతలుబ్ధుండవో
ధరనీనాటి నృపాలసంతతికి తథ్యంబింత లేకుండగన్

గీ॥ కవుల గీతంబులభ్ర గంగాప్రవంతి
తోడ జనసేసిపాడెను నాడువింక
కత్తిగంటమ్ములకును సఖ్యంబుగూర్చి
వేలుపుల బత్తిమై వరమ్ములతోడ.
మేలిపూజలసేయునా నాళులింక
వచ్చునా? మాకు, కృష్ణభూపాగ్రగణ్య!
నాదునీ నాడు గాక నెన్నాళ్ళకైన.

వివిధ విషయములు

లజపతి రాయిగారి గ్రంథము

లాలా లజపతి రాయిగారు మిస్ మేయో వ్రాసిన మదర్ ఇండియా గ్రంథమునకు ప్రత్యుత్తరముగ నొక గ్రంథమును వ్రాసి బొంబాయి పబ్లిషింగు కంపెనీ వారిచే ప్రచురించుచున్నారు. "అన్హాపీ ఇండియా" అని దానిపేరు. త్వరలో ప్రకటింపబడును. ఈ గ్రంథము అమెరికాలోను, ఇంగ్లాండులోను గూడ అదే సమయమున ప్రచురించుటకు ఏర్పాటులు జరుగుచున్నవి.

ఆంధ్ర విశ్వవిద్యాలయము

ప్రస్తుతము ఆంధ్ర విశ్వవిద్యాలయమునకు వైస్ చాన్సలరుగ నున్న సి. ఆర్. రెడ్డిగారు తిరిగి ఆపదవికే వచ్చే నెలలో జరుగు ఎన్నికలందు పోటీచేసెదరు.

బర్డోలీలో పన్నుల నిరాకరణము

గుజరాతు రాష్ట్రీయ కాంగ్రెసు కార్యాధ్యక్షులగు వల్లభాయి పటేలుగారు బర్డోలీ తాలూకాలో రైతులు ప్రారంభించు పన్నుల నిరాకరణోద్యమమును నడుపుటకు గాను పోవుచున్నారట.

ఇందూరు హోల్కారు వివాహము

ఇందూరు హోల్కారుగారి కార్యదర్శి 14 వ మార్చి నాటికి బెంగళూరు పోయిరి. వారము రోజులలోగా హోల్కారు కొలంబోనుండి ఇండియాకు వచ్చునని అతడు అనుమానించుచు చెప్పెను. కాని వేరుగా విచారింపగా కొలంబో పత్రికలు నేడో రేపో కొలంబోనుండి పూనాకు బయలుదేరెదరని తెలియుచున్నది. స్పెషలు రైలుపై బెంగుళూరు పోయెదరనియు అచ్చట మంచి హోటేలులో కొన్ని గదులు తీసికొనిరనియు తెలియుచున్నది.

బొంబాయి రేవునకు పోటీ

ఫిబ్రవరి 18 వ తేదిన బొంబాయి రేవు పట్టణమునకు పోటీగా కథైవారునందు వీడిబందరు రేవు అభివృద్ధి జెందుచున్నందున బొంబాయిలో ఆందోళన బహుజరిగి వరంగ సుంకములు విధించుటకు కారణమయ్యెను. ఈ యిబ్బంది తొలగించుటకు ప్రభుత్వమువారు నూతన రేవు పట్టణమునకై రూ 60 లక్షలు జాము సాహేబుగారికి ఇయ్యగలమని చెప్పిరని తెలియుచున్నది. జాము సాహెబుగారు యింకను యెక్కువ కోరుచున్నను త్వరలో ఒడంబడికకు వచ్చునట్లు తోచుచున్నది.

విజ్ఞప్తి

సుజాత [జనవరి ఫిబ్రవరి సంచిక] ఇంకను, ఏల వెలువడలేదని పలువురు చందాదారులు వ్రాయుచున్నారు. ఇంతవరకును సంపాదకులుగా పనిచేయుచున్న శ్రీయుత పి. యజ్ఞ శర్మగారు ఈ పని వదలుకొనినందున క్రొత్త సంపాదకుల నియామకమునకు ప్రభుత్వమువారి అంగీకారము కావలసివచ్చినది. దీనికొరకు కొంత ఆలస్యమైనది. పత్రిక ముద్రితమై సిద్ధముగ నున్నది. ఇటీవలనే ప్రభుత్వాంగీకారము కూడ లభించినది. కనుక వారము దినములలో పత్రిక చందాదారుల కందగలదు. అనివార్యమగు నియాలస్యమును చందాదారులు సహించుకొన ప్రార్థితులు.

సుజాత వ్యవస్థాపకుడు.

భారత శాసనసభ

ఫిబ్రవరి 18వ తేదిని 11 గంటలకు భారతశాసనసభ గౌ. వి. జె. పటేలుగారి అధ్యక్షతక్రింద సమావేశమయ్యెను. సమావేశము అత్యల్పకాలములోనే ముగిసెను.

గనుల చట్టపు సవరణబిల్లు

12 సంవత్సరములకన్న ఎక్కువ కాలము గనులయందు కార్మికులచే పని చేయించుటను నిషేధించుటకు గనుల చట్టపు సవరణ బిల్లును సర్ జార్జి రెయినీగారు ప్రవేశపెట్టిరి.

జోషీగారు బిల్లుపై మాట్లాడుచు 12 గంటల కాలము భూమిలో పనిచేయుట కష్టమనియు 8 గంటలకన్న ఎక్కువ కాలము పనిచేయకుండునట్లు సవరింపవలెనని సూచించిరి.

సర్ జార్జి రయినీగారీ విషయముపై మాట్లాడుచు త్వరపడిన తగ్గింపు సవరణములు కోనసాగవనియు, ఈ విషయము లన్నిటిని గురించి సెలక్టు కమిటీయందు ఆలోచింప వచ్చుననియు చెప్పిరి. సర్ జార్జి రెయిని గారి ఉపపాదనను అంగీకరింపబడెను. సెలెక్టు కమిటీ నియోగింపబడెను.

ఫిబ్రవరి ౧౮ హిందూ కుటుంబములవారు భాగములు పంచుకొన్నప్పుడు ఫారీ కత్తులను రిజిష్టరు చేయవలయునను శ్రీ హరిసింగ్ గౌరుగారి బిల్లుపై చర్చ జరిగెను. మొదట స్టేటు కౌన్సిలుసభలో ప్రభుత్వమువారు ఈబిల్లును ప్రవేశ పెట్టియుండిరి. స్టేటు కౌన్సిలునందు ఆమోదింపబడిన బిల్లు నేటిదినము భారతశాసనసభయందు చర్చకు తేబడెను.

శ్రీ క్రేరారుగారు బిల్లును ఉపపాదించుచు ఇట్లు చెప్పిరి:— హిందూ కుటుంబముల విభాగములననుసరించి కోర్టులలో కేసులసంఖ్య అధికమగుచుండుటచే ఈ బిల్లు తేబడినది. గవర్నరు జెనరలుగారు ఉత్తరువు ఇచ్చినంతవరకు ఈచట్టము అమలునందుంచబడదు. ఏలయనిన, రాష్ట్రీయ ప్రభుత్వములవారి అభిప్రాయములను పుచ్చుకొనవలసి యున్నది. ఫారీ కత్తులను రిజిష్టరు చేయుటకు కనిసపు స్టాంపుడ్యూటీని విధింపవలయునని ప్రభుత్వమువారి ఉద్దేశము.

సర్ హరిసింగు గౌరుగారు ఇట్లు చెప్పిరి:— ఈ శాసనముకూడ ఒక నిరోధశాసనమని నా అభిప్రాయము. హిందూ సంఘముపై అనవసరముగ కొత్త పన్నును విధించిన ట్లగును. హిందూ అవిభక్త కుటుంబములకు మాత్రమే ఈ చట్టమును అనుసరింపజేయుట ఇతర సంఘములవారికి వదలివేయుట ఎట్టి న్యాయమో ఊహింపజాలను. హిందువులందరు ఈ బిల్లును పరిశీలింప సెలక్టు కమిటీని నియమించిన బాగుండును.

ఈశ్వర శరణుగారు:— బిల్లు విషయమై భేదాభిప్రాయము లుండుటచేతను, సభలో స్వరాజ్య పక్షములవారు సభకు రాకుండుటచేతను బిల్లుపై చర్చ వాయిదవేయవలెనని ఈశ్వర శరణుగారు ఉపపాదించిరి. ఇది ఓడిపోయెను.

బిల్లుపై చర్చ జరుగవలయునను క్రేరారు గారి ఉపపాదనమే నిలచియుండెను.

అంతట సభ్యులు ఫలహారమునకు లేచిరి. ఫలహారానంతరము సభ సమావేశమయ్యెను. బిల్లుపై చర్చ ప్రారంభమయ్యెను. కాని స్టాండింగు ఆర్డరులలో నిర్ణయింపబడిన కనిసపు సభ్యులసంఖ్య సభయందు లేరని విద్యాసాగర పాండ్యగారు అధ్యక్షునకు తెలిపిరి. అందుచే అధ్యక్షుడు సభను వాయిదవేసెను. ఈబిల్లుపై చర్చ మరల వేరొక అధికారేతర కార్యక్రమము నాడు జరుగును.

స్థానికవృత్తాంతములు

హైదరాబాదు సర్ అక్బరుహైదరీగారు

రాజ్యాంగ మంత్రి సర్ అక్బరు హైదరీగారు రాబోవు వారము హైదరాబాదు విడిచి ఢిల్లీకి పోవుదురని తెలియుచున్నది.

మహారాజా సర్ కిషన్ ప్రసాదు ప్రధాన మంత్రి

ఈ మంత్రిగారి కన్నుల వ్యాధి కొరకు ప్రాంతీయ సుప్రసిద్ధ నేత్ర వైద్యులు రానున్నారట. ఆసియాటిక్ కర్నల్ క్లోవరు గారు కలవబోవుచున్నారని మా విలేకరి తెలుపుచున్నారు.

హైదరాబాదు మార్కెట్ గను

ఇదివరకు మేము ప్రకటించిన ప్రకారము డాక్టరు హెరాల్డ్ మాన్ గారు హైదరాబాదునకై ౧౭వ తేది ఇంగ్లాండు నుండి బయలుదేరనున్నారని రూటర్ వార్తా ప్రచార సంఘము తెలుపుచున్నది.

నైజాము

మొన్నటి దినము సాయంకాలము నైజాముగారు సర్ అక్బరు హైదరీగారితో బాబా బాదర్ పుష్పదోత్సవము చూచుటకై వెడలియుండిరి.

సుప్రసిద్ధ జపాను చిత్రకారుడు

హాసగావాయను సుప్రసిద్ధ జపాను చిత్రకారుడు అజంతా, ఎల్లోరా గుహలను చూచుటకై రానున్నాడని మా కార్యస్థానమునకు తెలియవచ్చినది.

సులోచనములు.



మన దేహమునకు మొదటి అలంకార వస్తువేది ఈ సంగతి మీరెప్పుడైన యోచించితిరా? ఆట్టి ముఖ్యవస్తువు రోగనివారణకై దోషనివారణకై గాంచుట తేనకు యొల్లకుల విశదమే గదా.

అవి మీయోగ్యతకెంత హేతుభూతమో ఆలోచించితిరా? అట్టి కన్నుల యందెట్టి రోగముండినను చూచ్వారము పొందించుచుండి అతిత్వరగ నలిపి పోవుట, పోటు, నీరు కారుట మొదలగు రోగము లను నివృత్తించు మందు యేది? ఈ రోగములు రూపుమాపు చరక సంహితలో చెప్పిన శాస్త్రోక్త ప్రకారము సులోచనములు మావద్ద ప్రఖ్యాతిగ దొరుకును.

రావల్ సులోచనములు ౨ సీసాలు,

జేమ్సు స్ట్రీటు, సికింద్రాబాదు.

గోలకొండ పత్రిక

ప్రథమ సంవత్సర మాఘ బ॥ ౧౨

శనివారము

మనరాష్ట్రనిర్మాణశాఖ

ఇటీవల ప్రచురింపబడిన ప్రభుత్వ సంవత్సరపు నివేదిక వలన మనరాష్ట్రములోని ఇంజనీయరింగు శాఖ (నిర్మాణశాఖ) విషయమై విశేషముగా ద్రవ్యము వ్యయముచేయ బడినదని విశదమగును. నివేదికా కాలములో దీనిపై ౧౬౮ లక్షలు అనగా ప్రభుత్వాదాయములో నెదవవంతు ఖర్చుపెట్టబడెను. దీనిలో వ్యవసాయ సంబంధముగా నీటి వసతుల నేర్పాటుచేయుటకు ౭౧ లక్షల రూపాయలు పట్టినవి. వీనిలో చాల ముఖ్యమైనది నిజాముసాగరము. దీనికై [illegible] లక్షలు పట్టినవి. ఇది పూర్తియగుటకు [illegible] లక్షలు ఖర్చు [illegible] వేసియుండిరి. ఈ పని ప్రారంభమై నాలుగు సంవత్సరములైనది. [illegible] కాగలదు. ఇది పూర్తియైనచో నీ చెఱువులోని నీరు [illegible] చదరపు మైళ్లు విస్తీర్ణము నాక్రమించుకొనును. ఈ నీరు [illegible] మైళ్ల పొడవుగల కాలువల ద్వారా భూములకు పారుచుండును. ఈ నీటివలన సుమారు ౨ లక్షల ఎకరముల సస్యము [illegible] లెక్కించి యున్నారు. ఇదిగాక [illegible] చెఱువులు తయారుచేయబడుచున్నవి. [illegible] చెఱువు [illegible] లక్షలను, [illegible] చెఱువు [illegible] లక్షలను పట్టినవి. [illegible] హిమాయత్‌సాగరు [illegible] ౭ లక్షలు పట్టినవి. మఱియు హైదరాబాదు [illegible] హిమాయత్‌సాగరు [illegible] పూర్తియయ్యెను. దీనికి మొదట నుండి పూర్తియగు వఱకు [illegible] లక్షలు పట్టినవి. ఈ చెఱువు ఉస్మానుసాగరమునకు కలసి యున్నది. ఈ రెండును మూసీనది కడ్డముగా కట్టబడి యున్నవి.

అన్ని నిర్మాణములకన్న చెఱువులు కట్టుట, నదుల కడ్డముగ నానకట్టలు కట్టి వ్యర్థముగ పాఱిపోవుచుండిన నీటిని పరిమితమైన మార్గములో త్రిప్పి మనకనుకూలమగునట్లు చేయుట చాల యుక్తమైన పద్ధతి. దీనివలన క్షామముల భయము కొంత తగ్గును. ప్రజలు లాభమునందుటయేగాక ప్రభుత్వము కూడ పన్నులను హెచ్చించుటచే లాభము పొందగలదు.

నివేదికా కాలములో రోడ్లకును, బంగ్లాలకును ౫౭ లక్షలు ఖర్చుపెట్టబడినవి. అనగా గత సంవత్సరముకన్న నిప్పుడు ౧౫ లక్షలు ఎక్కువ ఖర్చయ్యెను. ఈ మొత్తములో ౧౫ లక్షల రూపాయలు ఖుల్దాబాదులోను, ఢిల్లీలోను [illegible] బంగ్లాలు కట్టుటలో ఖర్చైనవి. ఈ నివేదికా కాలములో ౯౮ మైళ్ల క్రొత్తరోడ్లు వేయబడినవి. అనగా నిప్పుడు మొత్తముపై పి. డబ్ల్యూ. డీ. శాఖ వారిచే [illegible] మైళ్ల రోడ్లు నడిపింపబడు చున్నవి. ఈ రోడ్లకై ప్రతి మైలుకు ౭౧౭ రూపాయలు ఖర్చగుచున్నవి. ఈ రోడ్ల విషయములో నింకను తృప్తికరమగునని చెప్పబడలేదు. ౮౨ వేల చదరపు మైళ్ల విస్తీర్ణముగల రాష్ట్రములోని [illegible] మైళ్ల రోడ్లు చాలకొలది మాత్రమే. అనేక ముఖ్యస్థలములకు [illegible] రోడ్లులేవు. దీనివలన ప్రజలకు కష్టములు కలుగుచున్నవి. [illegible] వ్యాపారమునకు నిరోధము కలుగుచున్నది. [illegible] హిందూస్థానములోని ప్రధాన నగరములలో విశేషభాగము "టార్ రోడ్లు" వేసియున్నారు. హైదరాబాదులో నొక్కటియైన నమూనాకైన లేకుండుట శోచనీయము. మఱియు ప్రధాన నగరమగు హైదరాబాదులో మురికినీటి కాలువలు చాల మోటు పద్ధతిని నున్నవి. ఆ పద్ధతి యున్నచో ఇతర పట్టణములలో మార్చివేసిరి. విశ్వేశ్వరయ్య [illegible] క్రొత్త [illegible] ఏర్పాటును సూచించియుండిరి. ఆ ప్రకారము చేయుటకు ౧౦ సంవత్సరములగును. మఱియు దానికై సుమారు ౧ కోటి రూపాయలు పట్టును. ఈ పద్ధతి నిప్పుడు ప్రారంభము చేసినారు. [illegible] నివేదిక సంవత్సరము [illegible] విషయమై జరిగిన పనియంత తృప్తికరముగ లేదు. సంవత్సరమంతయు ప్రారంభిక ఏర్పాటులు మాత్రమే జరిగెను. [illegible] శక్తి [illegible] లేక [illegible] దీనిని త్వరలో ముగించినచో, [illegible] హైదరాబాదు నగరపు ఆరోగ్యమునకు చాల లాభము కలుగును.

ఇదివఱకు నగరములో మాత్రమే టెలిఫోనుండెను. కాని యీ నివేదికా కాలములో టెలిఫోనును హైదరాబాదునుండి రాయచూరు, వోరంగల్లు, జాల్నా, ఔరంగాబాదు జిల్లాలకు చేర్చియున్నారు. దీనికి సుమారు ౩ లక్షలు పట్టినవట.

మొత్తముపై ప్రభుత్వవారు చాల ఉత్తమమైన విధమున రాష్ట్రముయొక్క యభివృద్ధికరములగు పనులపై ద్రవ్యమును వ్యయము చేసి యున్నారు. ప్రజలకివి శాశ్వతముగా లాభకారులై యుండగలవు.

అధికారుల పర్యటనము — ప్రజల మొఱలు

ప్రధానమంత్రులగు మహారాజా బహద్దరు గారి పర్యటన సందర్భమున తమ బాగోగులను, కోరికలను ప్రకటించుకొనిన గుల్బర్గా ఉస్మానాబాదు ప్రజల పద్ధతి రాష్ట్రములోని వివిధప్రాంతముల ప్రజలు నవలంబించుచుండుట [illegible]. దీనివలన ప్రజలకును ప్రభుత్వమునకును సన్నిహిత సంబంధమేర్పడును. ప్రజావసరములను, కష్టసుఖములను ప్రభుత్వము వారు, మాధ్యమములులేక, ప్రత్యక్షముగా తెలిసికొని వాని గూర్చి తగిన చర్యలు గైకొన నవ్వును. దేశాభివృద్ధి పట్లను, ప్రజా సౌఖ్యము పట్లను ప్రభుత్వమువారికి గల శ్రద్ధయును, కృషియును, గనగొని ప్రజలు [illegible] ఉత్సాహముతో [illegible] విధముల ప్రభుత్వము వారికి తోడ్పడి, వారి యత్నములకు సఫలత [illegible]. ప్రజా ప్రభుత్వోద్యోగులు [illegible] రాష్ట్రీయ సత్వరాభివృద్ధి [illegible] ప్రభుత్వాధి[illegible] పర్యటన సందర్భమున తమ కష్టనిష్ఠురములను, ప్రతినిధుల మూలకముగ తెలుపుకొనుట [illegible].

భూమాన్యగాయున శాఖమంత్రియగు టి. జె. టస్కర్ గారు, మంథనికి విచ్చేసినపుడు అచ్చటి ప్రజలొక మహజరును సమర్పించుకొనిరి. [illegible] నివాసులు, ఇంటిపన్ను, [illegible] పన్ను, సిస్తులు వసూలు జేయునప్పుడు [illegible] నూటికి పది రూపాయలు చొప్పున అధికము వసూలు చేయుట, మున్నగు కష్టములను నివేదించుకొనిరి. మంత్రిగారు వీని గూర్చి శ్రద్ధ పుచ్చుకొందుమని సెలవిచ్చి యున్నారు. ఇట్టి కార్యక్రమమువలన, పరిపాలనా శాఖలలోని పొరపాట్లు, లోపములు, సవరింపబడి, ప్రభుత్వ విధానము సమృద్ధతతో సాగుచుండును.

గ్రామ సమాచారములు

గంగాపురము

ఇదొక బ్రాహ్మణుల జాగీరు గ్రామము. ఇది భువనగిరికి ౧౦ మైళ్ల దూరమున వల్లగొండ తాలూకాలో నున్న కొలనపాక గ్రామము ... పూర్వము ... రాజా ... బహద్దూరు ... ప్రభువులు బ్రాహ్మణులకు నిత్యనైమిత్తిక కార్యములు జరుపు కొనుటకు ... పట్టా బడసి జాగీరుగా నిచ్చియుండిరి. బ్రాహ్మణుల కవసరము గువారికిప్పటి ... పుష్పములు చాలా కలవు.

సంఖ్య

ఈ గ్రామమునందు మొత్తము పంచమ సోదరుల గృహములు కలిసి, ౧౨౦ గృహములు కలవు. ఇచ్చటి జనాభా ... తపోవనము బాగున్నందున బ్రాహ్మణులు అగ్రహారమునకు ఎంతయు సమాజనము. కొంత కాలముచ్చట ... ప్రపంచమునందు వైరాగ్యము తప్ప ... కలుగాచ్చును.

విశ్వేశ్వరములు

ఈ గ్రామమునకు ... కొండలు ... శ్రీ ... స్వామి ... కొండ ... స్వామివారి ఆలయము, దానికి ... పెద్ద ... గుహ ... సమాధి ... శిల్పము ...

వెంకటేశ్వరుని కొండ మీది నుండి ... విశేషము ... పుష్కరిణి ... గలదు ...

ఈ గ్రామమునందు రాక్షసుల గృహములు ... నిర్మించిన ... ఆర్కియాలాజికల్ శాఖ (Archeological Deprt) వారు ... నిర్మాణము ... శిల్పము ... కలవు ... మహిమ ... శిలాశాసనములు ... దొరుకును ... పరీక్షించిన నిజము ... మాన్యమును ...

అవకాశము

ఈ గ్రామమునకు సమీపమునందే ఆమారము గుట్టలు కలవు. అది పెద్దగ్రామము. ఇంతకుపూర్వము ఆంధ్రభాషాభివృద్ధి ప్రయత్నము ... గోలకొండ పత్రిక ... తెప్పించుచున్నారు. విజ్ఞాన ... వారు కొంత పరిశ్రమ చేసిన యిచ్చట నొక గ్రంథాలయము స్థాపించి లోకుల కాలక్షేపము ... అవకాశము కలదు.

సహాయము

ఇచ్చట కొందరు ... కాని ... విద్యాపరిష్కారము జరిపించుటకు ... హైదరాబాదునందలి ... రెడ్డి బోర్డింగ్ వారు ... శ్రద్ధ ... స్వజాతీయులలో విద్యా ప్రచారము ... కార్యనిర్వాహకులు ఆలోచింతురు గాక!

కుక్కునూరు

శ్రీ దేశోద్ధారక ఆంధ్ర భాషానిలయము
శ్రీకృష్ణ దేవరాయల జన్మదినోత్సవము
వేమన జయంతి

ఈ ... దినమునందే శ్రీ ... ఆంధ్ర భాషానిలయము ... శ్రీ కృష్ణదేవరాయల ... వేమన జయంతి ... ఉత్సవము ... శ్రీ ... అప్పారావు గారు సీతా ... శ్రీ సుబ్బారావు గారు ... శ్రీ ... కృష్ణదేవరాయల ... పద్యములు ... ఆంధ్రభాషా పోషకులు ... తెలుగు ... శ్రీ సుబ్బారావు గారి ... విషయములలో ... కార్యక్రమము ... జరిగెను ...

... శ్రీ ... వెం. రా. ... గారు, వేమన ... చరిత్ర, వేమన జీవితము, గ్రంథప్రకరణ, వేమన్న గారి భాషను, ... పద్యములతో ... సభకు ఉపన్యసించి ... శ్రీ ... సుబ్బారావు గారు ... ఈ సభకు ... ముగించిరి.

మెదకు
(స్వకీయ విలేఖరి)

... వర్షము ... ఇచ్చట ... విద్యాభివృద్ధి ... కృషి చేయుచున్నారు ... పాఠశాల ... విద్యార్థులు ... కృషి ... విద్యాలయము ... బోధింప ...

దేశబంధు సంపాదకులవారికి ధ

... శ్రీ ... స్వీకారము ... దేశబంధు ... సంపాదకుల ... శ్రీమాన్ ... ఆచార్యులవారు ... కృష్ణ ... హిందీ ... ప్రచారము ... జరిపి ... శ్రోతలలో ... ప్రముఖుల ...

భాంతము శ్రీయుత పాలపర్తి సత్యనారాయణ గారి యుపన్యాసము సభ్యులు తెమ్మనుచూ వినకుండిన పోవారి కిన్నులు దెరచుట కుపయోగించి యుండెడిది కాని మరునాడా విషయము స్మరించిన వారి కోపట లేదు.

కుక్కల హడావిడి

ఊరిలో పెండ్లియయినపో కుక్కలకు హడావిడి ఆటపాటలనే యోచటనయిన శుభకార్యమయిన మాయూరి వాసపిల్లలకు బుజముపై బట్టనిలుపని ఆనుపాటు ఖాస్తిలింకుటచే మున్ముందెవరి జాగ్రత్త వారు పడవలయును. ఎంతబలిసిన సమయమున సాపాటువప్పినదికాగు పైయుపనయన మహోత్సవమున సాపాటును తప్పదేను అమీవ సంభావనలు, పారంభమయినపి ఒక్కతడవ లయి యజమాని కభాలుఖము గావందర తోసికొనుచువచ్చి యిరుపక్షముల వారు నెనుకొన్నారి అంతయు ముఖాముఖి నఖానఖి శిఖాశిఖి యుద్ధము మొదలయ్యె న్యాయము జెప్పబోయిన నొక పెద్దమనిషిని ధ్వంసీకరించిన చంద్రయ్య గారి శస్త్రప్రయోగము గూడినయ్యె. ఆంత ఎంకుసభలో వారికి యోగ్యమయిన గౌరవము లభించినాడులను వారి యదృష్టము కొనియాడ దగినది అగ్రజాతీయులు సదా! ఇదంతయు కుత్రము లయుండిన ప్రతికిపో యెరుగారను

స్థలమహాత్మ్యము

మాయూరి దొంగతనమునకై దొంగతనముచేసిన బ్రాహ్మణ యువకుడు క్రమముగా ఆత్మహత్యము వెల్లినాడు. తానంతక మున్నట్టి దొంగతనము చేయుచుండెదనియు నంతవఱకు జరిగిన మూడింటియందును సాటిలేని జయము కలిగెననియు జయాపజయంబులు పైవా ధీనంబు లగుటంజేసి తనకీ మారపజయము ఘటించెననియు, నింటగాలిచిన రచ్చ గెలువవలయునని మొదట నింటిబియ్యము, దాచబడిన మాతృధనము, దెలియబడకుండ దొంగలించుట మొదలిడితిననియు, తనకీ వ్యాపారమున నొక కమసాలియు గోమటియు భాగస్థులనియు, దేవు డాయుష్యమిచ్చి సర్కారువారను గ్రహించిన నింక నెన్నియో నట్టివి చేయదలచితిననియు జెప్పె! అతనిచే నిసత్యము జెప్పించినది కృష్ణ జన్మస్థాన మహత్మ్యమని నమ్మవలసియున్నది.

శుభకార్య సౌరభము

కిమగొన వలయునంటె మాయూరే రావలయును ఏల యందురా మాయూరి సౌరభమునగుంకట్టుటకు ప్రత్యేకపు ఏర్పాటులు గావింప బడినవి అంమకు ముందుగా మాయూరి లోకల్బోర్డు శాఖావారు వందనీయులు అవేవన మొదట మొదట ప్రతియింటివారును దమ యింటిలోపలి బాలురుల, ముసికిసిటి కాలువల శుద్ధి పరుచుకొను చెరుగను అట్టి వారుండినపో వారిని వారింటిముట్టె యాత్రేయు మే స్వరియుకొని యుండును అంటిని లోకల్బోర్డువారు నియించిన పెద్దకాలువలలోనికి జేర్చుట, ఎవరయిన శ్రద్ధగొనిన వానిటిని లోకల్బోర్డు వారు రంటికే యుమిములకు దగు జాగ్రత్త గొనియెదరు. ఆ పెద్ద కాలువలోనుండి బయలుదేరెడు సౌరభము బీల్చి యానందపడ గలవేయి మునులుగల యాదిశేషుడయినను పరవశపడాలదు. క్రింపుగంపు మురిగిన సౌరభము, మినుములు దేసి మురిగిన సౌరభము బియ్యపు కుడితి మురిగిన సౌరభము, అంకంటు దేనికూ డేమి సకల పదార్థములు మురిగిన సౌరభము, ద్వాదశ విధములుగులు ప్రేల్లిన సౌరభము, ఇవియిది మునవాల యందరికన్నిరూపు లై విహరించుచుండును.

హైదరాబాదు బజారు ధరలు.

వేలూరి లింగయ్య అండ్ సన్సు వర్తకులు, కమిషన్ ఏజెంట్లు ఉస్మానుగంజు

ధరలన్నియు హాలీరు. పల్లా—౧౨౦ సేర్లు తూకరే. సేరు-౮౦ తులములు.

(మాఘ బ॥ ౧౧)

కందిపప్పు	రూ॥ ౨౯ ౦ ౦	శెనగలు మందం	౧౪ ౬ ౦
అంకపప్పు	౧౫ ౭ ౦	పులుపలు	
మినుపపప్పు	౨౩ ౦ ౧	ధనియాలు శేం౧౬	౬ ౧
పెసర పప్పు	౨౨ ౦ ౦	వెండి తు ౧౦౦	౯౧ ౦
శిరశెనిగ పప్పు	౨౩ ౦ ౦	బంగారంతులం౧ కి	౨౬ ౧ ౬
శెనిగపప్పు	౨౨ ౦ ౦	సావబిను	౧౩ ౬ ౦
జలాలియాగోధుమలు	౨౩ ౦ ౦	నోట్లు	౧౫ ౯ ౦
పిశీగోధుమలు	౨౨ ౦ ౦	హుండి	౧౫ ౬ ౦
శరబతిగోధుమలు	౨౩ ౦ ౦	ప్యాకటర్ బియ్యము	౨౩ ౦ ౦
బంసగోధుమలు	౨౬ ౦ ౦	అమనన్న బియ్యము	౨౮ ౦ ౦
మక్కాగోధుమలు	౨౨ ౭ ౦	గవుడబియ్యము	
నాసకరాంబియ్యము కొ॥	౨౩ ౦ ౦	తెల్ల జొన్నలు	౧౬ ౦ ౦
నాసకరాం ,, పా॥	౨౬ ౦ ౦	పచ్చజొన్నలు	౧౦ ౭ ౦
ఉల్లిగడ్డ	౫–౧౨, ౬–౮, ౬ ౭ ౦	సజ్జలు	౧౧ ౦ ౦
ఎల్లిగడ్డ శేం౧౨	౨ ౧౨ ౦	మినుములు	౧౩ ౧౦ ౦
మంచినూనె శేం౧౨	౬ ౮ ౦	నెయ్యి శే ౮౦	౬౮ ౦ ౦
గాలా	౯ ౦ ౦	సన్నమిరిచి కొత్తవి	౨౫–౩౦ వరకు
ఓ పోడిబియ్యము	౮౭–౫౦ వరకు	చింతపండు	౩౨ ౦ ౦
అరుకోటుబియ్యము పాతవి	౨౮–౨౫ వరకు	కాలి గోతాలు నం॥ ౧౦౦	౫౧ ౦ ౦
అంకలు మందం	౧౩ ౦ ౦		

"సభ్యత్వము సాజన్మహక్కు"

"అది ముంగుపుట్టినది నేను తరువాత పుట్టినది. నాతండ్రి స్థానమున ఖాళీ యయినతోడనే యితరునికి బోలేదు. నేను పెద్దవాడ నగువరకు నాకొఱ కాస్థానమును నిచ్చిరి. లోకల్బోర్డు సభ్యత్వము సాజన్మహక్కు" అని మా సభ్యులొకరు అనిన మాకె మాయూరికే సౌరభము తొలగు టెన్నడని యడిగిన "ఓహో యది తొలగుట సామాన్యమా? మీరెల్లరు వసనాత్యాగము జేయగలిగిన నాడే యిది సంభవించును అట్టి స్థితి కేవలము సంపూర్ణునికే కలుగును మీరు మాయము జూపకుండవలయును, వినుము వినకుండవలయు బీల్చుచు బీల్చకుండ వలయును" నని వారిలో నొక వేదాంతి "సరిసరి, యీస్థితి యిప్పటినుండియా, అనాటినుండియు, మాపెద్ద లిటులనే చేసిరి వారి స్మృతి గౌరవించుటకై మేమిటుల జేయకుండిన ద్రోహులము గామా" యని యొక రాజేయము గా బల్కుదురు కాని ప్రాప్తమునప్పింప వారికేరమా? మన సభ్యుల మనమెన్నుకొని పని జేయించుకొన వలయును గాని. వారినవిన నేమిలాభము?

చాల యవసరము

మా యూరికి హైదరాబాదునకు నేరుగా మోటారు సర్వీసు ప్రారంభమయిన నాటినుండియు నచటనుండి పర్యటక ఉద్యోగీయులు వచ్చుచున్నారు. స్థానికముగ సత్రాల్లలోను, ఇతర గేషిణ్ డిపార్టుమెంటులోను మిషన్ కంపౌండులో నెందఱో యుద్యోగీయులు నొంటిరిగా నుండుచుండురు ఇచ్చటికి గచ్చేరీ పనులమీద జుట్టుప్రక్కల గ్రామములనుండి కరణములు పటేళ్ళువచ్చి భోజనమునకై వారిపలెనే యెంత యో యిబ్బందిపాలగు చున్నారు. ఏ చెరువుగట్టునో యే చెట్టుక్రిందనో యే పాడుబడిన యింటిలోననో యొకప్రూట వండుకొని తిని కాలము బుచ్చుచున్నారు ఇచట నొక హోటలెంతయు నవసరము, ఆ పనికి బూనుకొనిన వారికి జాల లాభముగలుగును. దక్షిణోత్తర ధృవములగుచున్న గాఫీ హోటల్లె పెట్టి స్కాటు మొదలయినవారి కాతిథ్యమిచ్చిన యుడెవ్వడయిన నీపనికి బూనుకొని మహాదయలాభము బొందునుగాక.

ఇంద్రజాల మహేంద్రజాలము

ఈ గ్రంథములో జర్మని గారడీ, హస్తలాఘవము, అంగ్ల ఇంద్రజాలము, మంత్రశాస్త్రము, భూతవైద్యము, యంత్రములు, చీట్లపేక తమాషాలు, వినోదవిద్యలు మనుష్యుని మాయముచేయుట, మామిడిచెట్టును పుట్టించుట, జీవముతో సమాధియగుట, ఖడ్గముతోస తలచేతి మాట్లాడించుట, గాలిలో మనుష్యుని నిలుపుట మొదలగు విచిత్రము లున్నవి దీనిచే మేజిక్ చేయగలరు. వెల రూ ౧.

చమత్కార గణితము

(అప్రూవుడు) ఇందులో విచిత్రవినోద, మనోగణితములు, సమస్యలు, చిక్కు ప్రశ్నలు, యుక్తి తమాషా లెక్కలు, గణితావధానము గలవు. దీని చదివిన తెలివి కలుగును. ప్రతివానివద్ద నుండవలసిన పుస్తకము. వెల రూ 1.

పి. ఆర్. జనార్ధనం నాయుడు,

ఒంగోలు, (గుంటూరు)

నిజాం రాష్ట్రాభివృద్ధి

926 వ సంవత్సరపు ప్రభుత్వ నివేదిక ప్రచురింప బడినది అందు ముఖ్యముగా గానవచ్చు విశేష గుణమేమన, ప్రజాహిత నిర్మాణములకై వినియోగించిన పెద్ద మొత్తము.

1926 వ సం॥ న యిట్టి ఇంజనీరింగు కట్టడములపై ఖర్చుపెట్టిన సొమ్ము 178 లక్షల రూపాయిలు ఈ మొత్తము రాష్ట్రపు ఆదాయములో నూటికి 22 వ భాగము ఎలక్ట్రిక్ దీపముల టెలిఫోను, వ్యవసాయ వాణిజ్యములు, మున్నగు ప్రజాహిత కార్యములకై వినియోగించిన ధనమును దీనికి కలిపినచో సుమారు 2 కోట్ల రూపాయిలగును

నీటి వసతి కట్టడములు

ఈ రాష్ట్రమున ముఖ్యముగా వాణిజ్యముకంటె వ్యవసాయమే మెండు. అట్టితరి నీటి వసతుల నేర్పఱచుట ఎంత యావశ్యకమో వేరుగా చెప్పనక్కరలేదు. ఈ యేర్పాటులకై మొత్తము మీద 896 లక్షల రూపాయలు వెచ్చింప అంచనా వేసి పని ఆరంభించి యున్నారు అందుండి 82 లక్షల రూ॥ ఖర్చు చేసి 1926 సం॥ న పోచారము, రప్ప, బోయాన పల్లి చెరువులను కట్టించిరి

నిజాము సాగరము

ఈ సాగరము కట్టుటకు 4 సం॥ క్రిందటనే ప్రారంభించిరి దీనికై మొత్తము మీద 805 లక్షల రూ॥ వినియోగింప నెంచియున్నారు ఈ సాగరము పూర్తియైనచో 46 చదరపు మైళ్ళ వైశాల్యము కలిగి 23600 క్యూబిక్ అడుగుల నీటిని సేకరించి యుంచును. దీనినుండి 600 మైళ్లు పొడవుగల పెద్ద, చిన్న కాలువలను త్రవ్వి, 3 లక్షల ఎకరముల భూమికి నీటి నొసగును సాగర నిర్మాణముతో సహా కాలువలు త్రవ్వుట జరుగుచున్నది ఈ సాగరమునకు సంబంధించిన యేర్పాటులన్నియు పూర్తియగుటకు కింకా 4 సం॥ పట్టును నివేదిక సం॥ న ఈ సాగరముపై 49 లక్షల రూ॥ వెచ్చించిరి.

హిమాయత్ సాగరము

ఇది 1926 సం॥ న పూర్తియయ్యెను. దీనికై మొత్తము మీద వెచ్చించిన ధనము 93 లక్షలు ఇది హైదరాబాదు నగరమునకు కొన్ని మైళ్ల దూరమున గల మూసీనది కడ్డకట్ట వేసి దీనిని తయారు చేసిరి. హైదరాబాదు వరదల ముప్పునుండి తప్పించుటకును, సాంక నీటి అవసరముల పూర్తిచేయుటకును ఈ సాగరము నిర్మింప బడినది. ఇది 6600 క్యూబిక్ అడుగుల నీటిని నిలువ చేయును దీనిమీద వెచ్చించిన ధనమునకు నూటికి 6 రూ॥ చొప్పున వడ్డీ రాగలదని నమ్మకము గలదు.

ఇతరనీటి యేర్పాటులు

పాలేరు కట్టవ యొకటి గలదు. ఇది కట్టుటకు 22 లక్షల రూ॥ పట్టునని అంచనా వేసియున్నారు. ఇదికాక వైరా కట్టుటకు 25 లక్షలగునని యూహించుచున్నారు పాలేరు కట్టడము పూర్తికావచ్చినది. దీనిపై 1926 వ 8 లక్షలు ఖర్చుపెట్టిరి వైరా కట్టడముకై 4 లక్షలు వినియోగించిరి. ఈ పనిని త్వరగా ముగింప యత్నములు జరుగుచున్నవి పతే నెహిర్ ప్రాజెక్టు, సింగ భూపాలెము చెఱువుకై 7 లక్షలు వెచ్చింప నిశ్చయించి యున్నారు పని జరుగుచున్నది. ఇవికాక చిల్లర అప్పాషి పనులు జరిగినవి మొత్తముపైని క్రిందటి సం॥రముకంటె సుమారు 2 1/6 లక్షలు రూ॥ 1926 సం॥ న ఈ నీటి వసతుల కెక్కువ ఖర్చుపెట్టిరి.

రోడ్డులు- భవనములు

వీనికై గత సం॥ న 48 లక్షలు వినియోగించిరి. నివేదిక సం॥ న 57 లక్షల రూ॥ వెచ్చించిరి ఇందులో ఢిల్లీ, ఖుల్దాబాదు భవనములకై 15 లక్షలు వినియోగించిరి 91 మైళ్ల క్రొత్త రోడ్లను తయారు చేసిరి. 30 లక్షల వెచ్చమున కంచనా వేయబడిన కొన్ని ఆనకట్టులపై పని జరుగుచుండెను. మొత్తము మీద ... డబ్బు. డి వారిచే పోషింపబడుచున్న రోడ్లపొడుగు సుమారు 3 లక్షల మైళ్లుగును

టెలిఫోను

ఇదివఱకు టెలిఫోను సౌకర్యములు హైదరాబాదు నగరమునకు మాత్రమే యుండెను ఇప్పుడు జిల్లాలకు గూడ నిసౌకర్యమొసగ యత్నములు జరిగెను ఔరంగాబాదు, వరంగల్లు, జాల్నా, రాయచూరు నగరముల నీ యంత్రస్థాపన జరిగెను ఈ నాలుగు పట్టణములను హైదరాబాదుతో టెలిఫోను సంబంధము నేర్పఱచిరి వీనికి 3 లక్షల రూ॥ వ్యయమయ్యెను

ఉస్మాను సాగరము

దీని నిర్మాణమునకు 89 లక్షల రూ॥ వెచ్చించియుండిరి, దీనినుండియే హైదరాబాదు, సికిందరాబాదు నగరవాసులకు త్రాగుటకు నీరు వచ్చుచున్నది ఈ సాగరపు నీటి పన్నులవల్ల యంత్రములు బాగుగ నేర్పఱచిరి దీనికై సొమ్ము వచ్చును ... 91 వేలు రూ॥ అనటిపన్ను మూలమున ఆదాయము 2 లక్షలు

ప్రత్యేక కార్యములు

ఆదిలాబాదు జిల్లా నాసయోగ్యముగా, వ్యవసాయమున కనుకూలముగ ... చేయుటకు ... లక్షల రూ॥ రోడ్లు, చెరువులు కట్టుటకు ... హైదరాబాదు నగరములోని కట్టడములపై సుమారు ... లక్షలు వ్యయము చేసిరి. నగరములోని కృషి యంత్రములో నెన్నదగిన డ్రైనేజు (మురికి కాలువ యేర్పాట్లు) కార్యమును ప్రారంభించుట ఎర్. ఎమ్. విశ్వేశ్వరయ్యగారు ప్లాను తయారు చేసియుండిరి దీని ప్రకారము పని పూర్తియగుటకు 100 లక్షల రూ॥ లును 10 సం॥ లును పట్టును నివేదిక వత్సరమున ప్రారంభ కార్యములకై సుమారు 2 1/5 లక్షలు వినియోగించిరి.

నోటీసు

సికింద్రాబాదు డిస్ట్రిక్టు మునిసిఫ్‌గారి కోర్టులో స్మాల్ కాసు దావా నెం. ౯౦౭ సం॥ ౧౯౩౭.

పుప్పల క్రిష్టయ్య వలదు ఘంటయ్య వయస్సు ౩౫; వర్తకుడు హిమాంగలబజు; సికింద్రాబాదు—వాది.

Versus

పుప్పల బాలయ్య; వయస్సు ౩౦; సాకిన్ కొల్లాపురం మేడిచల్ సమీపం.

ప్రతివాది.

ఇందు మూలముగా ప్రతివాదికి తెలియ జేయునది యేమనగా ఖాతా నాక క్రింద నీవు వాదికి బాకీయున్న పాలి రూ॥ ౩౧-౧౩-౦లకు నిపై డిక్రీకోరుచు వాది తెచ్చిన పదవిదావా ౨౭ వ ఫిబ్రవరి ౧౯౩౭ కు విచారణకు వాయిదా వేయడినది. ప్రతివాది హాజరుగాకున్నను, దావా విచారింపబడును.

(Sd.) యం. హనుమయ్యగారు బి. ఎ.
ఫస్టుగ్రేడుప్లీడరు
వాదివకీలు
సికింద్రాబాదు.

అమ్మకమునకు మంచిభూమి

హిమాయత్ సాగరు ప్రాజెక్టు క్రింద

(1) 10 ఎకరములు (5 ఎకరములు తరి, 5 ఎకరములు ఖుష్కి) హైదరాబాదునకు పడమర 6 మైళ్లలో వున్న మర్త్యేలు గ్రామములో వున్నది ధరకు ఎకరము 200 రూ॥ చొప్పున రూ॥ 2000 ... గాలి ...

(2) 12 ఎకరములు, (7 ఎకరములు తరి 5 ఎకరములు ఖుష్కి) హైదరాబాదు, సికిందరాబాదునకు 5 మైళ్ల దూరమున యున్న పుప్పల గ్రామములో యేటి కాలువ క్రింద వున్నది హైదరాబాదు ... సాగరమైన ... నీటి సప్లయి కాగల, ఒక్క ఎకరము 125 రూ॥ చొప్పున రూ॥ 1500

(3) (40 + 80) మొత్తము 120 ఎకరముల ఖుష్కి భూమి రెండు స్థలములలో, గట్కేశ్వరము ... 8 మైళ్ల దూరమున యున్న ... గ్రామములో యున్నది ఖరీదు ఎకరము 30 రూ॥ చొప్పున రూ॥ 3600

వివరములు కోరువారు, యింగ్లీషులోగాని, తెలుగులోగాని వ్రాయవలెను.

డి. శ్రీమాళవందారు నాయుడు
5882 ... ... ,
సికింద్రాబాదు.

ఇన్స్యూరెన్సు లేక బీమా

పి. సూర్యనారాయణశాస్త్రిగారు

సాధారణముగ పోస్టాఫీసు (టప్పాఖాన) ద్వారా కొనవలసినవారికి పైకమును పంపుటకు రెండు మార్గములు గలవు. అందొకటి మనియార్డరు చేయుట దీనికి నూటికొక్క రూపాయి కమీషను దీనికొరకు పైకమునకుమాత్రము కరెన్సీనోటులను గొని ఇన్స్యూరుచేయుట. దీనికిపోస్టేజి రిజిష్ట్రేషను గాక నూటికి రెండణాలు చార్జి గొందురు. ఇన్స్యూరు చేయవలసిన కవరులోనెంత పైకముంచినదియే దాని విలువ అవిలువ ననుసరించియే చార్జి గైకొందురు. ఈ చార్జియేల తీసికొందురు? ఇన్స్యూరు చేయుటవలన లాభమేమి? ఇందలి ముఖ్యసూత్రమెద్ది? ఆఫీజు గైకొనుటవలనపోస్టలువారు, వారిద్వార ఇన్స్యూరుచేయబడిన మొత్తముగల వస్తువు, దానినందజేయ దలచబడిన వారికి దప్పక, మార్పేదియు లేకనే, యందజేయుట కొప్పుకొనుట నిశ్చయము; అట్లుఅందజేయ జాలనిపక్షమున నావిలువ వెంటనే తమస్వంతిముగుండి యిచ్చుటకు వారు బాధ్యులు. కావున ఇన్స్యూరు చేయుటయనగా నొకవస్తువుయొక్క నిజమయినవిలువ నిర్ణయించి ఆద్దానిస్థిరము గావించుట. ఇచట నాశమునొందిన లేకపోయిన ఇన్స్యూరు చేయబడిన మొత్తము నిచ్చుటే పోష్టలువారికి తప్పదు. ఈ బాధ్యత వహించుట వలన గైకొనవలసిన యసాధారణ జాగ్రత్తలకై వారు కొద్ది ఫీజు గైకొందురు. ఇన్స్యూరుచేయుట మనియార్డరు చేసిన దానికంటెలాభము అనగా మామూలు మార్గమునకంటె లాభప్రదము. మనియార్డరు చేసిన నూటికి యొక రూపాయి కమీషను. ఇన్స్యూరుచేసిన నూటికన్ని ఖర్చులుగలపి ౩. అణాలగును. ఇదియేపద్ధతి వెండి బంగారము మొదలయిన విలువగల వస్తువుల నందజేయుట కుగట్టు బంగీలవిషయమున వర్తించును. లోపల నుంచిన వస్తువులయొక్క విలువ వెంతయగునో యంతకిన్స్యూరు చేయవలసి యుండును. వస్తువులనులేని విలువ నిర్ణయించి యెక్కువతమ్ము ఇన్స్యూరుచేసిన నటులజేసినవారే నష్టమును పాలు గావలసివచ్చును. కావున ఇన్స్యూరెన్సు వందలి ముఖ్యసూత్ర మెద్దియన కొద్దిఖర్చుతో హెచ్చులాభము బొందుటయే.

ఇన్స్యూరెన్సు పోస్టల్ డిపార్టుమెంటునకే పరిమితించినదికాదు. కేవలముధనము వెండి బంగారము కొలతకాదు. దీనిని ధనమూల్యముగల ప్రతి వస్తువునకు వర్తింపజేయవచ్చును. ప్రపంచమునందు జాలపరిమితస్థితిలో నుండిన యీపద్ధతి క్రమక్రమముగ నభివృద్ధిచెంది నేడు ప్రపంచముననం దాండవమాడుచున్నది. ఇది పెక్కువిధములుగా పరిణమించి యొకశాస్త్రము యైనది. మొదట మొదట నున్నయిబ్బందు లన్నియు పోయి ప్రజల యవసరమును బట్టి ఇన్స్యూరెన్సు ఇంచుమించు ౨౦౦ వందల సంవత్సరముల నుండియు నను... నుండియు దీనివృద్ధి జరిగి

కొనిన దీనియభివృద్ధికి పాశ్చాత్య దేశములందు దీనియెడగల యపార గౌరవాసక్తులను, గారణమారయ నగును దీనినివారు బీదలపాలిటి కల్పతరువనియు, ధనికులపాలి నిక్షేపమనియు, జాతీయధన National Wealth మనియు నింకెన్నియో విధముల ప్రశంసింతురు. నిజమారసిన నిప్రశంసలుగాని మూఢభక్తిగాని కావనియు నంతియు నిజమనియు తెలియనగును. పాశ్చాత్యులు అను జాతీయధనసంగ్రహణము గావించుకొను మార్గములలోనిది ప్రధానమయినది. అట్టి ఈ యుత్తమపద్ధతి మన హిందూదేశమున ప్రవేశించి యొకశతాబ్దములోపు బాగుగా నభివృద్ధికి వచ్చినదని యిప్పటికిని జెప్ప వీలులేదని ముక్కుమొగము మనమెరుంగగలము. నేటికిని ఇన్స్యూరెన్సునిన నేమియో చాలమందిసామాన్య ప్రజలెరుంగరనే యెరుగరు దాని యెడల వై ముఖ్యము విద్యావంతులనబడువారిలలోనే తొలగలేదు. కావున మనదేశము పెంపుగోరు ప్రతివారును దీనిని ప్రోత్సహించుట విధి. జాతీయార్థికము లక్కునేనాడే జాతిబలముగలది యయి పాటివారిలో సమాన గౌరవప్రతిపత్తుల బొందగలము. అట్టి ప్రయత్నములలో నిదియు నొక నిర్మాణ కార్యక్రమము. ఈ విషయమున ప్రచారమెంతేని యవసరమయినది.

ఇన్స్యూరెన్సుపలుజాతులుగనున్నది. ఫైరుఇన్స్యూరెన్సు (అగ్నిబీమా) మెరైన్ ఇన్స్యూరెన్సు [నావికాబీమా] మోటారుకార్ ఇన్స్యూరెన్సు, ఆక్సిడెంటు ఇన్స్యూరెన్సు [ప్రమాదపుబీమా] లైఫ్ ఇన్స్యూరెన్సు [జీవితబీమా] యనియు నింకెన్నియో విధములు గలవు. ఇవన్నియు నాయా సందర్భము లందమూల్యమయిన లాభమును నిచ్చుచున్నవి. కాని జీవితబీమా చాలవానికంటె లోనికి వచ్చినది. దీనికి లాభనష్టముల గలిగించు విషయములూహ్యములుగాక లెక్కప్రకారము నిర్ణయింపదగి యుండుటచే నిట్టి ప్రాముఖ్యతయు నభివృద్ధియు కలిగినది. ఇతరబీమా జాతులన్నియు గలసి యొక యెత్తు, జీవిత బీమా యొకయెత్తు. ఇంతవరకు బర్మా దేశమిన ఇన్స్యూరెన్సు కంపెనిలలో నూటికెనుబది జీవితబీమా పనినే జేయుచున్నది. దీనికి గలిగిన యాదరణయే దీనియభివృద్ధికి గారణము. అభివృద్ధిజెందుచున్న ప్రజల యవసరముల గోర్కెల బూర్తి జేయుటకై ప్రయత్నించి జీవిత బీమా చాల లాభదాయకముగ జేయబడినది. జీవితబీమా పద్ధతియేమి? దానివలన వ్యక్తికి సంఘమునకు దేశమునకు జాతిగల లాభము లెవ్వి? పాశ్చాత్య దేశముల యభివృద్ధికిది యెటుల దోడ్పడినది? మన యభివృద్ధికి దీనివలని గలయవకాశము లెవ్వి? మున్నగునవి ముమ్ముందు క్రమముగా విచారింతము.

మాచెన్ మోటార్
౧౧
వరుహస

ప్రతూపు బజారు రోడు, హైదరాబాద్.
మాగ్నెటో, కార్ బురెట్రా బాగుచేయుటలో నిపుణులు.
పెట్రోలు వ్యయము పూర్వ ప్రమాణమునకు తేచబడును దరలు సరసము. ఒకసారి పరీక్షించి చూడుడు

గ్రంథస్వీకారము

విమలానందము

గ్రంథకర్త ... రోమా వెంకటస్వామి ... ప్రకాశకులు ... [illegible]

వెల ౦-౧౨-౦

ఇదియొక సాంఘిక నవల కథకోల ... కల్పితమని గ్రంథకర్తగారే సెలవిచ్చియున్నారు. ... సాంఘిక నాగరిక సంఘర్షణ ... కవిగారు కొంతవరకు చూపించియున్నారు. ... సారాంశమును రెండు మాటలలో చెప్పనుంచు, సారి భోగమునకు; భోగమది సంసారమునకు, ఇది చాల విషమ సమస్య; ఆ యుద్దేశముతో వ్రాసిన నవలా జాతి కెక్కవలసినది, (Novel of purpose) కవిగారి యుద్దేశము కొనియాడదగినది. నవలా నటులకు నాధారమైనది, ... సిద్ధమైనదియునగు వేశ్యావృత్తిని నిరసించుట. కాని కవిగారు తలపని తలంపుగా నందు సంసారి స్త్రీ చే భోగమది కొన్నను గుణమునే భోగమునకెయ్యెను. ఈ కథను నిజము కవివరించి చూపిన నసమంజసము కాకేరగు. ఒక యనాధ బాలుడు, ఆనందరావునాయుడు, కష్టించి చదివి సంస్కార ప్రియుడై చిత్రలేఖనమందు ప్రతిభగలవాడగును. బీమునేనరావు నాయుడు ధనికుడు. రాజమ్మ అను కూతురుగలవాడు. ఆ వినిని ఆనందరావునకిచ్చి పెండిలిచేయును. కాని రాజమ్మ కామిగాడు అను జీతగానిని దగులుకొని భర్తనవ హింసించినటుల నేరమారోపించి జైలునకు పంపించును. ఇంతకు పూర్వమే యీ ఆనందరావు ఒక వేశ్యయొక్క పాపను గూతును విమలయనునది ప్రేమించి వేశ్యావృత్తి నొల్లకయితని శరణ జొచ్చియుండును. తుదకు లేక కష్టములకు పాలైన పిమ్మట జారయగు రాజమ్మ మృతించును. విమల ఆనందుని పెండ్లాడును. కావున ఈ గ్రంథము పేరు విమలానందము.

ఈ నవలయొక్క కథ రమ్యముగానున్నది. కాని పాత్రపోషణ సంపూర్ణముగా చిత్రింపబడలేదు. మరియు దీనినే బాగుగా పెంచియుండిన నొక ఉత్తమైన నవలయై యుండును. ఇప్పుడుండువంకలో గ్రంథకర్తగారు తమ యుద్దేశముల మంచి పద్ధతిపై చిత్రించియున్నారు. విమల స్వభావము వెలుగక యామెను కామించిన నియోగి బ్రాహ్మణుడును, ముసల్మాను వర్తకుడును విద్వాంసు నపామునుగుటప్పుగా సపరివారులై బొంబాయి మలబారు కొండలపై యుద్ధము చేయుటను గ్రంథకర్తగారు బోలా సుమ్మాజు వేగముకేసును మదిలోనుంచికొని వ్రాసినట్లున్నది. గ్రంథకర్తగారి వాంఛ మెలుగునుచు. వీరు తమ విజ్ఞానమును సంఘ సంస్కార మార్గములందే యూపమున వినియోగించుట చాల శ్లాఘాపాత్రము.

REG. No. N. 45. REG. No. M. 2185

గోలకొండ పత్రిక.
ట్రూపుబజారు హైదరాబాదు, దక్కన్
సంవత్సరము చందా రు. ౭-౦-౦
అర్ధసంవత్సరము „ „ ౩-౧౨-౦
విడి ప్రతిక ౦-౧-౮

శ్రీయుత

STAMP.

Printed and Published by K. Balakrishna Reddy at the Golkonda Press, Troop Bazaar, Hyderabad Dn.